విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రైతుల రుణాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : రైతులు మరియు కౌలు రైతుల రుణాలను రద్దు చేయాలని రైతు రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్‌లో గురువారం జరిగిన అఖిలపక్ష ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా వర్షాలకు పంట కొట్టుకొని పోయాయని, ఈ సంవత్సరం అలా కాకుండా పంట పూర్తిగా నీటమునిగి మొక్క రావడంతో స్థానికంగా వాటిని కొనేనాథుడు లేడని కేంద్ర ప్రభుత్వం తుఫాను మరియు కరువు సహాయ చర్యలకు తక్షణ సాయంగా రూ.3 వేల కోట్లు పూర్తి సాయంగా రూ.10వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి మాత్రమే కాకుండా అరటి బొప్పాయి కూరగాయల పూలపండ్ల తోటలు దెబ్బతిన్నాయని తుఫానుతో నష్టపోయిన రైతుకు ఎకరానికి వరికి రూ.30 వేలు, వాణిజ్య పంటకు ఎకరానికి రూ.60 వేలు, ఉద్యానవన గంటలకు రూ.75 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో రైతు వేదన వర్ణనాతీతమన్నారు. రైతు కృష్ణా జిల్లా అధ్యక్షులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల, కౌలురైతుల, దేవాలయభూములు కౌలుకు చేస్తున్న కవులుదారుల బకాయిలు రద్దు చేయాలన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ తడిసిన మరియు రంగు మారిన ధాన్యాన్ని తేమ శాతాన్ని చూడకుండా ప్రభుత్వమే ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా కాలువల పూడికలు తీపించకపోవడంతో వర్షం కురిసి ఎంతకాలమైనా ఇంకా పంట పొలాల్లో నీరు నిల్వ ఉందని, అందువల్ల కాలువల పూడిక తీయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పట్టణ ఇంచార్జ్ బాలాజీ, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాల పురోగతిపై సమీక్ష

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో వెలగపూడి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వ్యవసాయం, ఉద్యాన, గృహ నిర్మాణం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ నగరంలోని కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లాలో తుఫాను పరిస్థితి పంట నష్టం తదితర అంశాలపై సిఎస్ గారికి వివరించారు. తుఫాను ప్రభావానికి జిల్లాలో ప్రాథమిక అంచనాల ప్రకారం 95,970 హెక్టార్లలో వరి, 977 హెక్టర్లలో వేరుశనగ, 711 హెక్టార్లలో మినుము, 540 హెక్టార్లలో మొక్కజొన్న, 250 హెక్టార్లలో పత్తి పంటలకు నష్టం జరిగిందని తెలిపారు. ఈనెల 13న ఇంటర్ మంత్రిత్వ కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి పంట నష్టం పరిశీలించిందన్నారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులు మరల విత్తనాలు వేసుకోవడానికి జిల్లాలో 7954 క్వింటాళ్ల మినుము, 350 క్వింటాళ్ల వేరుశనగ,152 క్వింటాళ్ల పెసర విత్తనాలు అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఈవీఎంల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ సూచించారు. గురువారం ఆమె స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవచ్చో అనే అంశంపై యువతి యువకులకు అవగాహన కోసం జేసీ చాంబర్ ఎదుట ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెద్ది రోజా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిప్యూటీ తాహిసిల్దార్ శ్యాంనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు అవసరం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణకు ఎంతో అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పేర్కొన్నారు. డిసెంబర్ నెల 14 నుండి 20 వరకు కృష్ణాజిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంధన పొదుపు ఆవశ్యకతపై, ప్రజలను చైతన్య పరచేందుకు నిర్వహించిన ర్యాలీకు పచ్చ జెండా ఊపి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు, విద్యుత్ ఉద్యోగులు, పలువురు వినియోగదారులు పాల్గొన్నారు. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే అనేది ఇంధన పొదుపు ప్రాముఖ్యత గురించి భారతదేశంలోని ప్రజలలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎలక్ట్రికల్ ఈఇ మన్నెం భాస్కరరావు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ రామ్ లక్ష్మణ్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగిన అంగన్వాడీ సిబ్బంది నిరాహారదీక్ష

విశాలాంధ్ర-కూచిపూడి : ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి మూడో రోజుకు చేరింది. దీనితో అంగన్వాడీ కేంద్రాలు పూర్తిస్థాయిలో మూతపడ్డాయి. ప్రభుత్వం తమ పట్ల కొనసాగిస్తున్న సాచివేత వైఖరితో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూనిరసన తెలియజేసినఅనంతరం మొవ్వ సెంటర్లో ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. మొవ్వ ఐ సి డి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ ఘంటసాల చల్లపల్లి మండలాల్లో గల 185 కేంద్రాల సిబ్బంది నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా సిపిఎం పార్టీలోని అనుబంధ సంస్థ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. కాగా బుధవారం నాడే కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రీ స్కూల్ పిల్లలకు టేక్ హెూమ్ రేషన్ అందజేశారు.

అంగన్‌వాడిల మానవహారం

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంగన్‌వాడి కార్యకర్తలు, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా పామర్రులో మూడవరోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పామర్రు శాఖ అధ్యక్షురాలు ఉమారాణి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో మానవహారం నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె, నిరసనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

17న ప్రభుత్వ పింఛనర్ల దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 17వ తారీకు ఆదివారం పెన్షనర్స్ దినోత్సవ వేడుకలను చల్లపల్లి శ్రీ చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం మొవ్వయూనిట్ కార్యదర్శి పరాశరం సీతారామాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ పాల్గొంటారని ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్స్ కు సత్కారం జరుపుతామని పేర్కొంటూ మొవ్వ సబ్.ట్రజరీ కార్యాలయ పరిధిలోని మొవ్వ ఘంటసాల చల్లపల్లి మండలాలలోనియూనిట్ సభ్యులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

శ్రీదేవికి పీహెచ్‌డి

విశాలాంధ్ర-చల్లపల్లి : గురుకుల పాఠశాలలో ఆంగ్ల అధ్యాపకురాలు చేపూరి శ్రీదేవి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పట్టా అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి. అరుణ కుమారి తెలిపారు. ఉమేన్ ప్రోటోగానిష్ట ఇన్ ది సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ అఫ్ మహాశ్వేతదేవి అండ్ వోల్గా, ఏ కంపేరటివ్ స్టడీ అనే అంశంపై శ్రీదేవి సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసానికి డాక్టరేట్ లభించినట్లు ఆమె తెలిపారు. మూడేళ్లుగా గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న శ్రీదేవి పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్‌లు నిర్వహించడం ద్వారా పిల్లలను ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ కుమారి, వైస్ ప్రిన్సిపాల్, సిబ్బంది శ్రీదేవి ని అభినందించారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : నిరుపేద కుటుంబాల్లో క్రిస్మస్ వెలుగులు నింపాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ - పురిటిగడ్డ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. గురువారం సాయంత్రం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని సీఎస్ఐ చర్చిలో నిరుపేద మహిళలు, వృద్ధులు 54 మందికి ఐవీఎం స్వచ్ఛంద సేవా సంస్థ - పురిటిగడ్డ ఆధ్వర్యంలో డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహాయం రూ.30 వేలు వ్యయంతో నూతన వస్త్రాలు బహుకరించారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నియంత పాలన : మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని అణచివేసేలా వైసిపి ప్రభుత్వం వ్యవహరించడం వైసిపి నిరంకుశ వైఖరికి నియంత పాలనకు ప్రత్యేక్ష నిదర్శనం అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు 3 వ రోజు చేపట్టిన సమ్మెకు టిడిపి జనసేన నాయకులు మద్దతు పలికారు. ప్రజాస్వామ్య బద్ధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత మరచి నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజల భావప్రకటన, స్వేచ్ఛ హరించి, కేసులతో వేదిస్తున్నారని, రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు తమ న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం గత 3 రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం వారి డిమాండ్స్ పరిశీలించకుండా వారి ఉద్యమాలను అణచివేసే దోరణిలో ఆలోచించడం దారుణం అన్నారు. అంగన్‌వాడీలకు అన్నీ సంక్షేమ పథకాలను అమలు పరచాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, ఇప్పటికైనా సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే టిడిపి, జనసేన ప్రభుత్వంలో పరిష్కరిస్తామని బుద్ధప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యం : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రభుత్వ అవలంభి స్తున్న నిరంకుశ పాలనవల్ల ఉద్యోగస్తులు నరకయాతన అనుభవిస్తున్నారని దానికి ఉదాహరణే అంగన్వాడి కార్యకర్తల నిరవదిక సమ్మె అని పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి టీచర్లు, సహాయకులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించలేని తలపెట్టిన నిరవదిక సమ్మె గురువారం నాటికీ మూడవరోజుకు చేరుకుంది .సమ్మెకు సంఘిబావం తెలుపుతు పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ దీక్షశిబిరంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలతో కలసి కుర్చున్నారు . ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లడుతూ అధికారంలోకి వస్తే అంగన్వాడి టీచర్లకు తెలంగాణకు మించిన జీతాలు ఇస్తామని ,కాంట్రాక్టు కార్మికులను పర్మింట్ చేస్తామని ,సిపియస్ రద్దుచేసి ఓపియస్ ను తెస్తామంటూ ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసిన వైఎస్ జగన్ రెడ్డి తీరా అదికారంలోకి వచ్చాక ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, పెడన జడ్పిటిసి ఆర్జా వెంకట నగేష్ ,రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సలపాటి వీర ప్రసాదు, కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు ,బంటుమిల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రకాసి, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి కరుణ జ్యోతి, అకునూరీ రత్నం,కొండ, సన్నాల ప్రసాద్,రహెంతున్నిస,నాగలక్ష్మి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నూరు,నజీర్,బాజన్న, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అంగన్వాడీ వర్కర్స్ కి అండ్ హెల్పెర్స్ యూనియన్ కి వారి పూర్తి మద్దతును ప్రకటించారు ..

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జాతీయ తైక్వాండో పోటీలలో ఎస్.వి.ఎల్ విద్యార్థి బంగారు పతాకం సాదించినట్లు ఎస్.వి.ఎల్ విద్యాసంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం ఎస్.వి.ఎల్ విద్యాసంస్థలలో జరిగిన కార్యక్రమంలో దుట్టా మాట్లాడుతూ 26 వ జాతీయ నేషనల్ తైక్వాండో పోటీలు ఒంగోలు డా॥ బిఆర్ అంబేద్కర్ భవనంలో ఈ నెల 9,10 వ తేదిలలో జరిగిన 56,60 కె.జీల క్యాటగిరి విభాగంగా 18 సంవత్సరాలు పైబడిన వారు పాల్గోనగా ఈ పోటీలలో ఎస్.వి.ఎల్ ఇంటర్ 2 వ సంవత్సరం చదువుతున్న కొక్కిలిగడ్డ అమర్‌నాథ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ వి నాగేశ్వరరావు, కోచ్ కె నాగరాజు లు అమర్‌నాథ్‌ను అభినందించగా కళాశాల అధ్యపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పలువురు అభినందనలు తెలిపారు.

ఎన్ఆర్ఈజీఎస్ పనులు తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి పనుల సామాజిక తనిఖీలను మొవ్వ మండలంలో కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగానే గురువారం నుంచి కూచిపూడి లో ఫీల్డ్ అసిస్టెంట్ కైలకనకారావు పర్యవేక్షణలో 2022 ..23 సంవత్సరంలో నిర్వహించిన 27 పూడికపనులు, గ్రామంలో ప్రభుత్వ నిధుల సహకారంతో జగనన్న కాలనీలో, సొంత స్థలాలలో నిర్మించుకొన్న 77 పక్కా గృహాలను, 494 వైయస్సార్ ఫెంక్షన్ కానుక పింఛన్ల పంపిణీలను డి.ఆర్.పి. బి రంజిత్ కుమార్, వి ఎస్ ఏ జి సాయికుమార్ తనిఖీలు చేపట్టారు. ఈ పనులపై గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం గ్రామసభ నిర్వహించనున్నట్లు డీఆర్పి వెల్లడించారు

అంగన్వాడీ సమ్మెకు యార్లగడ్డ సంఘీభావం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పెర్స్ కు మద్దతు తెలియచేసిన. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వారావురా, గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు.. ఆచంట సునీత, పొదిలి లలిత ,, సరితా దేవి బుస్సే, కంభంపాటి లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్‌లో పసిడి సాధించిన మాన్య

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో సత్తా చాటి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్న గన్నవరం క్రీడాకారిణి దాసరి మాన్య ను గన్నవరం యం.పి.పి అనగాని రవి అభినందించారు. ఈనెల 8 నుండి10వ తేదీ వరకు విజయనగరం లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన గన్నవరం స్రవంతి హై స్కూల్ 8వ తరగతి విద్యార్థిని దాసరి మాన్య శాబర్ వ్యక్తి గత విభాగం నుండి పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించింది.గురువారం నాడు గన్నవరం మండల అధ్యక్షులు కార్యాలయం లో అనగాని రవి క్రీడలో సత్తా చాటి గన్నవరం ప్రాంతానికి వన్నె తెచ్చిన మాన్యను ఆమె కు ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన శిక్షకులు ధనియాల నాగరాజు ను రవి తో పాటు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంది పరంధామయ్య, మండలపరిషత్ అధికారి సత్య కుమార్, గోపవరపుగూడెం సర్పంచ్ నల్లూరి వెంకటేశ్వరరావు అభినందించారు.

ఇన్సూరెన్స్ వర్తింపచేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండలంలో తుఫాన్ వలన దెబ్బతిన్న పంట పోలాలను తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ, ఎడిఎ జయప్రదలు పరిశీలించారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో మిచాంగ్ తుఫాన్ వల్ల నీట మునిగిన పంట పోలాలను గురువారం పరిశీలించగా వరి కంకులు మొలకలు రావడంతో రైతులకు ఇన్సూరెన్స్ పథకం వర్తింపచేయాలని దీని వల్ల పంట ఋణాలు రద్దు చేసే అవకాశం ఉంటుందని రైతులు అధికారులను కోరారు. ప్రస్తుత ప్రభుత్వం ఇన్సూరెన్స్ విధానాన్ని రద్దు చేసి ఇన్‌పుట్ సబ్సీడీ ప్రవేశపెట్టిందని, గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని 33 శాతం పైగా వరి పంట నష్టం జరిగితే నష్ట పరిహారం అందించేందుకు అవకాశం ఉంటుందని, రైతుకు ఏ మేర పొలం ఉన్నా 5 ఎకరాల వరకు మాత్రమే నష్టపరిహారం అందచేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. మండలంలో పంట నష్ట అంచనాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ మాజీ సర్పంచ్ బచ్చు వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

చంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లిలో ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి కూచిపూడి ఎస్సై డి సందీప్ గురువారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. చల్లపల్లి ఎస్సైగా చేసిన సందీప్‌కు విలేకరులతో గల పరిచయాన్ని అనుసరించి ఈ ఆర్థిక సహాయాన్ని చల్లపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర కు ఫోన్ పే ద్వారా పంపించడంతో ఆ నగదును సహచర విలేకరులతో కలిసి ఆయన చంద్ర కుటుంబానికి అందజేశారు.

దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండలంలోని భవిత సెంటర్ నందు దివ్యాంగుల దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ నెల 3 వ తేది ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించవలసిన కార్యక్రమం తుఫాన్ కారణంగా నిర్వహించలేకపోవడంతో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఇ.ఒ 1 ఎన్ శివశంకర్‌రావు, ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్యలు పాల్గొని భవిత విద్యార్థులకు నిర్వహించి ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఐ.ఇ.ఆర్.టి.లు నాగమణి, నాగదుర్గ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్వీట్లు, బహుమతులను రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం రాజారావు , సెకండ్ గ్రేడ్ టీచర్ శ్రీనివాసరావు లు అందచేశారు.

ఈవీఎంలపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నేతల సమక్షంలో ఈవీఎం మిషన్. ద్వారా ఓటు వేసే విధానంపై తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పి, టి.డి.పి. పార్టీల నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా గురువారం అయ్యంకి, భట్లపెనుమర్రు, పెదసనగల్లు, కూచిపూడి, చినముత్తేవి, మంత్రి పాలెం, నిడుమోలు, మాకులవారి పాలెం లలో డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ గోపాలరావు, జూనియర్ అసిస్టెంట్ జి. శామ్యూల్, ఆయా గ్రామాల వీఆర్వోలు విఆర్ఏల సహకారంతో ఈవీఎం మిషన్ ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు ఆయా గ్రామ ప్రభుత్వ కార్యాలయాలలో అవగాహన కల్పించారు.

గుడివాడ టీడీపీకి అడ్డా : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు గంజి రామరావు, అడుసుమిల్లి సుబ్రమణేశ్వరావు, వేముల కుర్మయ్య, ముసూనూరి కసుర్తిబాబు, కఠారి సత్యనారాయణ, ఎన్‌టిఆర్, రావి శోభనాద్రిచౌదరి, కఠారి ఈశ్వరరావు, రావి హరిగోపాల్, రావి వెంకటేశ్వరరావులు గుడివాడను అభివృద్ధిలో నడిపిస్తే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు 4సార్లు గెలిచి 10సం॥లు టిడిపిలో 5సం॥లు నేను ప్రతిపక్షంలో ఉన్నాను అంటు, ఆ తరువాత వైసీపీలో మంత్రి పదవిని కూడ వెలగబెట్టి అయన చేసింది శునయమన్నారు. గుడివాడ అంటే దేశవ్యాప్తంగా బూతుల వాడగా, గజకరణ, గోకరణం లాంటి మాయ మాటాలతో ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు నోటికి ఎది వాస్తే అది మాట్లాడుతూ గుడివాడ ప్రజలను, మోసం చేసిన నానికి ప్రతి టిడిపి కర్యకర్త రిటన్ గిఫిట్ ఇచ్చి సాగనప్పేందుకు సిద్ధంగా ఉండాలని టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అధ్యక్షతన టిడిపి పట్టణ కమిటి సభ్యులతో సమన్వయ కమిటీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల ఇన్‌చార్జిలు, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిడిపి నాయకలను ఏవిధంగా ఇబ్బందులకు గురిచేసిందో తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కాల్యాణ్ సత్త, చంద్రబాబు, లోకేష్‌ల కనుసన్నల్లో గుడివాడ గడ్డను మళ్ళి టిడిపి అడ్డాగా మార్చంచి, భువ్వనేశ్వరమ్మకు గుడివాడ సీటును గిఫ్ట్‌గా ఇందమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గోకవరుపు సునీల్, నాయకులు డా॥గోర్జి సత్యనారయణ, పోలాసి ఉమా, నాయకులు కార్యక్రర్తలు పాల్గొన్నారు.

శ్మశాన వాటికను బాగు చేయండి

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక పెద్దరుకపాడులోని స్మశాన వాటిక పూర్తిస్థాయిలో ముళ్ల కంపలతో మునిగి పోయి మృతి చెందిన వారిని తీసుకు వెళ్లడం ఎంతో కష్టం ఉందని వెంటనే స్మశాన వాటికను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సామాజిక వేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కోరారు. గురువారం స్థానిక 25వ వార్డులోని పెద్దఎరికిపాడు స్మశానవాటిక వద్ద ఆర్‌కె వారియర్స్ అధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ పెద్దఎరుకపాడు లోని స్మశాన వాటిక కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణకి దృష్టికి తీసుకువెళ్ళాడంతో స్పందించి పది రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ సభ్యులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, మట్టా జగదీష్, చరణ్‌తేజ్, ఘంటా అంజి, దివిలి సురేష్, చరణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో కలకలం

-రూ.58 లక్షలతో ఉడాయించిన క్యాషియర్

-పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ మేనేజర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : బ్యాంకు క్యాషియర్ సొమ్ము దోచుకున్న వైనం మచిలీపట్నంలో గురువారం సంచలనం రేపింది. ఎంత ప్రయాసపడి రూపాయి రూపాయి దాచుకుని బ్యాంకులో కూడ పెట్టుకుందామని దాచుకున్న సొమ్ముని కొందరు స్వార్ధపరులు దోచుకుపోవడాన్ని మచిలీపట్నం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వివరాల్లోకి వెళితే మచిలీపట్నంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంకులో క్యాషియర్ గా పనిచేస్తున్న షేక్ మస్తాన్ రూ.58 లక్షలతో ఉడయించినట్టుగా బ్యాంక్ మేనేజర్ పుట్టి కళ్యాణ్ తేజ ఆర్ పెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యాషీర్ గా పనిచేస్తున్న షేక్ మస్తాన్ విచారిస్తున్నామని, త్వరలోనే వాస్తవాలు వెల్లడిస్తామని పోలీస్ సిబ్బంది తెలిపారు.

బల్లారపుకు డాక్టరేట్

విశాలాంధ్ర -కూచిపూడి : మండల కేంద్రమైన మొవ్వ అంబేద్కర్ నగర్ కు చెందిన బల్లారపు రంగనాథరావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సమాచారంతో గురువారం అంబేద్కర్ నగర్లో పండగ వాతావరణం ఏర్పడి మిఠాయిలు పంపిణీ చేసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో సికింద్రాబాద్.లోని విశ్వవిద్యాలయం పీజీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బల్లారపు రంగనాథరావులిఆన్ ఎఫీషియెంట్ అండ్ సెక్యూరిటీ డేటా స్టోరేజ్ అండ్ చెకింగ్ ఫర్ పబ్లిక్ క్లౌడ్స్ యూజింగ్ మోడిఫైడ్ ఎల్లిప్టిక్ కర్వ్ క్రిప్టోగ్రఫీలిఅంశంలో డాక్టర్ బి సుజాత పర్యవేక్షణలో నిర్వహించిన పరిశోధనకు పి.హెచ్.డి తోపాటుడాక్టరేట్ లభించింది.. ఈ సమాచారంతో స్వగ్రామమైన కృష్ణా జిల్లా మొవ్వ గ్రామంలో పలువురు ఆయనను ఫోనుల ద్వారా, కుటుంబ సభ్యులను నేరుగాఅభినందించారు.

అంగన్‌వాడీలపై ఒత్తిడి తెస్తున్న ప్రభుత్వం : చల్లగుళ్ల

విశాలాంధ్ర - గుడివాడ : అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తు వారిని అనగ దోక్కాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా పోరాటలు చేస్తామని తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రమ్మణేశ్వర రావు అన్నారు. గురువారం స్థానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న ధర్నాకు తెలుగు రైతు విభాగం నుండి చల్లగుళ్ల మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను జీతం పెంచి వెట్టి చాకిరి నుండి విముక్తి చేయాలన్నారు. ప్రభుత్వ (గ్రేడ్) ఉద్యోగులకు ఏవైతే సదుపాయాలు వెంటనే అంగన్‌వాడీలకు కల్పించాలన్నారు. ఈ కార్యకర్తలు పాల్గొన్నారు.

పున్నారావు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : పున్నారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ పండి రామకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధి పోతేపల్లి గ్రామంలో నివాసముంటున్న బుర్ర పున్నారావు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ అవసరాల నిమిత్తం రామకృష్ణ రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ పున్నారావు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు మృతుని భార్యకు అందజేశామని అన్నారు. అకస్మాత్తుగా మరణిస్తే లక్ష రూపాయల బీమా భాదితకుటుంబానికి వర్తించకపోవడం చాలా దారుణమని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి భాదిత కుటుంబానికి పరిహారం అందేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గద్దం రాజు, బండిశివ, పవన్, వేముల వెంకటేశ్వరరావు, తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: కరువు, తుఫానులతో పంట నష్టపోయిన రైతాంగాన్ని, గ్రామీణ ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి సారధ్యంలో విజయవాడ లెనిన్ సెంటర్‌లో గురువారం జరిగిన అఖిలపక్షం, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు చేపట్టిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ధర్నాకు అధ్యక్షత వహించిన సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ కరువు, తుఫాన్‌లతో పంటలకు భారీ నష్టం జరిగిన కారణంగా దీనిని జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ మల్నీడి యల్లమందారావు, సీపీఐ జిల్లా నాయకులు అంబోజి శివాజీ, షేక్.నాగుల్ మీరా, వల్లంకొండ బ్రహ్మం, కె.బాబూరావు, షేక్.సుభాని, మన్నె హనుమంతరావు, మాలపాటి ఉదయ్, ఉప్పే నరసింహారావు, కట్టా చామంతి, సాంబయ్య, దేశాయ్, బి.వెంకట్రావ్, విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణ,అప్పురబోతు రాము, తూనం వీరయ్య, సంగుల పేరయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి అరుణ్‌కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సీహెచ్.దుర్గాకోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బంకా.ఝాన్సీలక్ష్మిబాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమారి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, ప్రజానాట్య మండలి విజయవాడ నగర అధ్యక్షులు షేక్.నజీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం : ఎంపీపీ మలక్

విశాలాంధ్ర-కంచికచర్ల: పెండ్యాలలో తుఫాన్‌తో నష్టపోయిన పంట పొలాలను ఎంపీపీ మలక్ బషీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పటికే వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టం అంచనా వేయడం జరిగిందని. త్వరలోనే రైతులందరికీ నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంట నష్ట అంచనా పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అండగా ఉన్నారని ప్రతి కవులు రైతుకి, రైతులకి సమన్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

క్రమశిక్షణ గల నాయకుడు దాసిన

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): క్రమశిక్షణగల నాయకుడు కామ్రేడ్ దాసిన నారాయణరావు అని సీపీఐ నగర కార్య దర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ 51వ డివిజన్ పార్టీ కార్యదర్శి దాసిన నారాయణ రావు (61) బుధవారం రాత్రి హాస్పిటల్‌లో మృతి చెందారు. నారాయణ రావుకి భార్య, కుమారులు ఇద్దరు, కుమార్తె ఉన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మరణ వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కొత్తపేటలోని తన నివాసం వద్ద ఉంచిన మృతదేహంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. చిన్ననాటి నుండే కమ్యూనిస్టు నాయకులు తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచంద్ర రాజుల స్ఫూర్తితో అఖిలభారత యువజన సమాఖ్యలో చేరిన నారాయణరావు, పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వహించారన్నారు. పాత బస్తీలోని పాత 5వ, 34వ డివిజన్ లలో కార్పొరేటర్లుగా బాధ్యత వహించిన పల్లా సూర్యారావు, గందు పాండురంగారావు, పొట్నూరి స్వరాజ్యం, పల్లా దుర్గాంబ, శివకోటి నరసింహచారిల గెలుపుకై కృషిచేయటమే కాకుండా, అనేక అభివృద్ధి కార్యక్రమములలో నారాయణరావు చురుగ్గా పాల్గొనే వారు. గత సంవత్సరం జరిగిన డివిజన్ పార్టీ మహాసభలో నారాయణరావు డివిజన్ కార్యదర్శిగా ఎన్నికై డివిజన్ లో పార్టీ విస్తరణకు తన వంతు కృషి చేస్తున్నారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, సీనియర్ పార్టీ నాయకులు పల్లా సూర్యారావు, చీపుర్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, డి.వి. రమణబాబు, పార్టీ నాయకులు సింగరాజు సాంబశివరావు, ఎస్వీ రమణ, తిప్పా బత్తుల వెంకటేశ్వరావు, పొట్నూరి చిన్న, కొరగంజి కనకారావు, పిచ్చయ్య, శీలం సోమేశ్వరరావు, ఆకుల యేసు, ససుపల్లి శ్రీనివాసరావు, బేవర శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ మరి పిల్ల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిన బేస్ కంటేశ్వరుడు, మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, దుర్గాసి రమణమ్మ, తదితరులున్నారు.

సుభాని మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టి నగర్): 59వ డివిజన్ పార్టీ కార్యదర్శి ఎస్ కె సుభాని(60)మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరావు అన్నారు. సుభానికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బుధవారం రాత్రి సింగర్‌నగర్‌లోని తన ఇంటి వద్ద చనిపోయారు, సుభాని బ్రహ్మానందరెడ్డినగర్ విశాలాంధ్ర ప్రాంతంలో పార్టీలో చేరి చురుగ్గా పాల్గొనేవారు. అనంతరం సింగ్‌నగర్ ప్రాంతంలోకి తన నివాసాన్ని మార్చుకున్న తర్వాత సింగ్ నగర్ ప్రాంతంలో పార్టీ నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ విస్తరణకు పనిచేశారు. ప్రస్తుతం పార్టీ 59 డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. నిజాయితీగా పనిచేసే సుభాని ఆ ప్రాంతంలోని ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. సుబాని మరణ వార్త తెలియగానే కోటేశ్వరరావు తన నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి భాస్కర్‌రావు, తాడి పైడియ్య, కార్యవర్గ సభ్యులు లింగ బత్తుల శివకుమార్, కొట్టు రమణారావు, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కే. నజీర్, స్థానిక పార్టీ నాయకులు ఎస్ కే బాష, పి.లక్ష్మయ్య, ఎల్.ప్రసాదు. సింగిరెడ్డి చిన్న, చీకటి సైదారావు, సిపిఎం నాయకులు భూపతి రమణ, కే కృష్ణ, మురారి, మూర్తి తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

అంగన్వాడి ఉద్యమానికి సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర-మైలవరం : అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ తమ న్యాయమైన సమస్యలకు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దీక్షకు గురువారం సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం ఉద్యమానికి సీపీఐ మైలవరం మండల కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు సంఘీభావం, మద్దతు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ ఇచ్చిన హామీను వెంటనే నెరవేర్చాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్స్ కి ఇచ్చే జీతం కన్నా అధికంగా ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి నెరవేర్చలేదని, 2022లో సుప్రీంకోర్టులో అంగన్వాడి వర్కర్స్ ఇచ్చినటువంటి హామీను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రూ.5 లక్షలు చేయాలని తదితర సమస్యలపై అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ చేస్తున్న పోరాటానికి సిపిఐ మద్దతు ఇస్తూ భవిష్యత్ కార్యక్రమాల్లో అంగన్వాడి వర్కర్లకు చేయూతనిస్తామని తెలిపారు.

పింఛన్లు రూ.7వేలు పెంచాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వృద్ధాప్య, వితంతు పింఛన్లు పెంచాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నగర శాఖ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గురువారం విజయవాడ కబేళా సెంటర్ 45వ డివిజన్‌లోని సచివాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబలు మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతు పింఛన్లు రూ.6వేలు పెంచాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు రూ.7వేలు పింఛన్లు పెంచాలని అన్నారు. వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.2750 పింఛన్ నుంచి రూ.6వేలు చేయాలన్నారు. దివ్యాంగులకు రూ.3వేలు నుంచి రూ.7వేలు పెంచాలన్నారు. సామాజిక పింఛన్ పెంపుదలకు వ్యక్తి గత దరఖాస్తులతో స్థానిక సచివాలయంలో సెక్రటరీలకు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసనలో డివిజన్ నాయకులు పడాల తవుడమ్మ, ఆర్.జ్యోతి, బీ.సామ్రాజ్యం, అరుణ, పార్వతీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి రూ.1.25 లక్షల విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరిగే నిత్య అన్నదానికి ప్రసాదంపాడు (విజయవాడ) వాస్తవ్యులు కొర్రపాటి లక్ష్మీబాయమ్మ. నిత్య అన్నదానానికి రూ.1.25 లక్షలు ఆలయ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ కలెక్టర్ కె రమేష్ నాయుడు సూచనల మేరకు ఆలయ ఇన్‌స్పెక్టర్ బత్తుల కృష్ణమోహన్‌కు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజా పాల్గొన్నారు.

పార్టీ సభ్యులు వెంగయ్యకు శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): రిక్షా కార్మిక నేత పెయ్యల వెంగయ్య (65) మృతి కార్మిక వర్గానికి నష్టమని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అన్నారు. ముత్యాలంపాడు సత్యనారాయణపురం ప్రాంతంలో నివసించే వెంకయ్యకు భార్య నలుగురు కుమార్తెలున్నారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఆ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి పనిచేశారని తెలిపారు. ముఖ్యంగా రిక్షా కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వారన్నారు. సత్యనారాయణపురం వద్ద కర్మల భవన్ లో వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శ నక్క వీరభద్రరావు, తెలుగుదేశం నాయకులు నవనీత సాంబశివరావు, స్థానిక పెద్దలు సామంతపూడి చిన్న, విజయ్ కుమార్, ఏఐటియుసి నాయకులు నీలం దుర్గారావు, చీకటి సైదారావు తదితరులున్నారు.

వంట మేస్త్రీ దారుణ హత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వంట మేస్త్రీ దారుణ హత్యకు గురైయ్యాడు. అతని వద్ద పని చేసే వ్యక్తే విచక్షణంగా నరికి చంపాడు. ఈ ఘటన గురువారం విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. విజయవాడ కబేళా ప్రాంతానికి చెందిన ఏసు వంట మేస్త్రీగా పనిచేస్తుంటాడు. దసరా ఉత్సవాల్లో కూడా అతను గ్యాటరీంగ్ పనులు చేస్తుంటాడు. అతని వద్ద పనిచేసే వ్యక్తి గణేష్‌తో ఇటీవల కార్తీకవనసమాధానలో గోడవ జరిగింది. గణేష్ రూ.15వేలు ఇవ్వాలని ఆ డబ్బు విషయంలో గోడవ పడ్డారు. సాయంత్రం రమణయ్య కూల్ డ్రింగ్ షాప్ సమీపంలో టీ తాగేందుకు ఏసు, గణేష్‌లు మరి కొంత మంది వర్క్ వచ్చారు. టీ తాగిన తరువాత మిగిన వర్క్ వెళ్లిపోగ, ఏసు, గణేష్‌లు అక్కడే మాట్లాడుకున్నారు. డబ్బు విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. గ్యారటీంగ్ కొత్త కత్తితో ఒక్కసారిగా ఏసు విచక్షణంగా రహితంగా నరికాడు. అక్కడ జనాలు చూస్తుండంగానే కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఏసు అక్కడిక్కడే మృతి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు హూటహూటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గణేష్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

వనభోజనాల్లో గొడవ.....కక్షతోనే ప్రణాళిక ప్రకారం హత్య

ఇటీవల వంట మేస్త్రీలతో పాటు వర్క్ కూడా అమరావతి రోడ్డులోని వనభోజనాలకు వెళ్లారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పేకాట ఆడారు. అక్కడే గణేష్ పై ఏసు అందరికి ముందు చేయి చేసుకున్నాడు. తన రూ.15వేలు ఎప్పుడు ఇస్తావంటూ ఆగ్రహానికి గురై వర్క్ ముందు చెంపదెబ్బకొట్టాడు. అది మనస్సులో పెట్టుకొని గణేష్ ఏలాగైన ఏసును అంతం చేయాలని ఉద్దేశ్యంతో హత్యకు కుట్ర పన్నాడు. గ్యాటరీంగ్ పనుల్లో వాడే కత్తితో మెడ దాడి చేస్తే ఏసు కూప్పకూలిపోయాడు. కింద పడిన తరువాత కూడా ఏసు పై విచణక్షణ రహితంగా పొడిచి చంపాడు. ఒక్కసారిగా పాతబస్తీ ఉలిక్కిపడింది. పట్టపగలే రోడ్డు పై అతీకిరతంగా నరికి చంపడంతో జనాల్లో భయాందోళనకు గురైయ్యారు.

తాళాలు పగులగొట్టి...సచివాలయ సిబ్బందికి అప్పగించి...

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను అధికారులు గురువారం పగులగొట్టారు. వీటి నిర్వహణను గ్రామ సచివాలయ సిబ్బందికి అప్పగించి, కేంద్రాల నిర్వహించాలని ఆదేశించారు. అపరిష్కృతంగా ఉన్న డిమాండ్లు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్న మాట తెలిసిందే. ప్రభుత్వం వారి డిమాండ్ల పరిష్కారంలో ఎటువంటి చొరవ చూపకపోగా, మూతబడిన కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో విస్సన్నపేట ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, ఎంఈవో సుధాకర్ మండలంలోని పలు కేంద్రాలను పరిశీలించి, వాటిని తెరిపించి, సచివాలయ సిబ్బందికి అప్పగించారు.

బైకును ఢీకొన్న బస్సు-ఇద్దరి మృతి

విశాలాంధ్ర-ఏ కొండూరు : బైక్ పై వెళుతున్న యువకులను ఎదురుగా వస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కృష్ణారావు పాలెం పంచాయతీ పరిధిలోని స్పిన్నింగ్ మిల్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఏ కొండూరు ఎస్సై ఆర్ అంకారావు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల గ్రామానికి చెందిన ఎం చిరంజీవి (30) మరియు అదే గ్రామానికి చెందిన ఎమ్ రవి (25) బైక్పై తిరువూరు వైపు నుండి మైలవరం వైపు వస్తుండగా విజయవాడ నుండి భద్రాచలం వైపు వెళుతున్న తెలంగాణకు చెందిన ఆర్టీసీకీ చెందిన బస్సు ఎదురుగా ఢీకొనడంతో చిరంజీవి అక్కడికక్కడే మృతి చెందగా కొన ఊపిరితో ఉన్న రవి ని 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు ఎస్ఐ తెలిపారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మృతదేహాలకు శవపంచనమ నిర్వహించి న అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు అందించనున్నట్లు ఎస్ఐ అర్ అంకరావు తెలిపారు

పాఠశాల నిర్వహణపై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలోని ఎస్టీ బాలుర గురుకుల పాఠశాల నిర్వహణపై ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను ఆమె గురువారం పరిశీలించారు. విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లు నిండిపోయి దుర్గంధం వెదజల్లటంతోపాటు, పాత్రలు శుభ్రం చేసుకునే ప్రాంతం నాచుతో నిండి అపరిశుభ్రంగా ఉండటాన్ని ఆమె గుర్తించారు. మరుగు అవసరాలకు పలువురు విద్యార్థులు బయటకు వెళుతున్న విషయాన్ని ఆమె పాఠశాల అధికారులను ప్రశ్నించారు. విద్యాలయ ప్రిన్సిపల్ జి.జాన్సన్ దేవరాజ్ సమాధానం ఇస్తూ ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం నెలకొనటమే ఇందుకు కారణమన్నారు. తమ సొంత నగదుతో మరుగుదొడ్లను శుభ్రపరిచే వాహనాన్ని రప్పించి, శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. పాఠశాల పరిశుభ్రతకు బ్లీచింగ్ అవసరమని పంచాయతీ సిబ్బందిని కోరినా, తమకు ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఎంపీపీ వనజాక్షి తనవంతుగా బ్లీచింగ్‌కు అవసరమైన నగదును అందజేసి, వెంటనే సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

ఓటర్ల జాబితా తనిఖీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఎలక్ట్రోల్ పరిశీలకులు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ శ్రీధర్ గురువారం 80 విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బిషప్ హజరయ్య బాలికోన్నత పాఠశాల, సూర్యారావుపేటలోని 191 నుండి 198, 241 నుండి 243 పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు జాబితాను పరిశీలించారు. విజయవాడ ఎలక్ట్రాల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఎలక్షన్ సెల్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను అనుగుణంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు అనుసరించిన విధానాన్ని విచారించారు. ఓటర్ల సవరణ దరఖాస్తుకు వచ్చిన ఫారం-6, 7, 8 ద్వారా సవరించిన ఓటర్ల జాబితా, బీఎల్వోల పనితీరును పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ ప్రసాద్, జెడ్ జీ-2 మల్యాద్రి, తాసిల్దార్‌లు వెన్నెల శ్రీను, ఎం.మాధురి, ఎస్ఇ కే.రామ్మోహన్రావు, ఎలక్షన్ డీటీ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రధానం-మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యమని నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక 46వ డివిజన్ 145 సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమాల్లో పాల్గొని సంక్షేమ బోర్డును ఆవిష్కరించి అనంతరం పాల ఫ్యాక్టరీ వద్ద వైసీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల సీఎం జగన్మోహన్‌రెడ్డి శ్రద్ధ పెట్టి ప్రతి పేదవాడికి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. జగన్ అన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేలా చూస్తున్నారని తెలిపారు. మరోవైపు ప్రతి వాడను అభివృద్ధిచేస్తూ ఎప్పుడుకప్పుడు అభివృద్ధి, ప్రజల క్షేమం పట్ల మక్కువ చూపుతున్నారని పేర్కొన్నారు.

టిక్కెట్ చెకింగ్ మెగా డ్రైవ్ ద్వారా రూ.13.27లక్షల జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ లోని రాజమండ్రి- విజయవాడ సెక్షన్‌లో మెగా టికెట్ చెకింగ్ డ్రైవ్ నిర్వహిగా ఒక రోజులో అక్రమ ప్రయాణాలు,లగేజి బుక్ చేయకుండా వెళ్ళుతున్న వారిపై కేసులు నమోదు చేసి వారి నుండి రూ.13.27 లక్షల గరిష్ట జరిమానా విధించటం జరిగిందని డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లి తెలిపారు.దాదాపు 100 మంది టిక్కెట్ తనిఖి సిబ్బందితో 63 రైళ్ళను తనిఖి చేపట్టామన్నారు.ఈ తనిఖిలలో అక్రమ ప్రయాణాలపై 1973 కేసులు,లగేజి బుక్ చేయకుండా వెళ్ళుతున్న 17 మందిపై కేసులు నమోదు చేయడం ద్వారా ఒకే రోజులో రూ.13.27 లక్షల జరిమానా రూపంలో విధించామన్నారు. ఈ మెగా డ్రైవ్‌లో డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ జె.సుకేష్ దీపక్,స్క్వాడ్ టీటీఈలు,కొత్తగా రిక్రూట్ అయిన ప్రో-కమర్షియల్ క్లర్క్/టికెట్ కలెక్టర్ రెండు స్లాట్‌లుగా ఏర్పడి ఈ తనిఖీలు నిర్వహించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:: AT KAIKALUR

O.S.No.85/2021

Between :
Kollipara Satyamadhuri - Plaintiff
And
General Manager, Krishnaveni, Krishna District Milk Producers, Co-operative Union Ltd., Rep. by Deputy Director - Defendant
To,
General Manager, Krishnaveni Krishna District Milk Producers, Co-operative Union Ltd., Rep.by Deputy Director, Peshimam Mohammad Erfran Saleem, S/o. Abdul Samad, R/o. Veteinary Colony, Road No.5, Flat No.106, Vijayawada-8, Vijayawada JCJC.,

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై అద్దె బకాయిలు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి శ్రీకోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు అమలుకు శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు ది. 04-01-2024వ తేదీన ఉదయం 10.30గం॥లకు పై కోర్టునందు స్వయముగా గానీ, వకీలుగారి ద్వారాగానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది : 04-01-2024

శ్రీ జి.ఉదయ్ శంకర్, శ్రీ పి.పవన్‌కాంత్,
వాది తరఫు న్యాయవాదులు,
ఫోన్ నెం. 9490339161.

అంగన్వాడీలను భయపెడుతున్నారు

విశాలాంధ్ర-గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం పెద్ద కొమిర గ్రామంలో గురువారం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్నధర్నా మూడోవ రోజుకు చేరుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది తాళాలు పగలగొట్టి రికార్డులు స్వాధీనం చేసుకో మని ప్రభుత్వ ఆదేశాల అనుసారం, పెద్ద కొమిర గ్రామం తోట మూల అంగన్వాడీ సెంటర్ -91 వద్దకు వచ్చిన సచివాలయ సిబ్బందిని ఆడుకొని తాళాలు పగలగొట్టకుండా నిలబడిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యకమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు లిదిరిశాల. వెంకట కృష్ణ రావు , మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇనుగంటి. మధుసూదన్ రావు , గ్రామ ఎంపీటీసీ సభ్యులు దొంతల. బుచ్చిరామయ్య , గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షైక్ .సైదులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గిరిజన దంపతుల ఆందోళన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద చంద్రుపట్ల పంచాయతీ శివారు కొర్ర తండాకు చెందిన గిరిజన దంపతులు గురువారం ఆత్మహత్య చేసుకుంటామంటూ రహదారిపై హల్‌చల్ సృష్టించారు. వివరాల్లోకి వెళితే...కొర్ర తండాకు చెందిన కొర్ర బాలకృష్ణ తన భార్య, బంధువులతో కలసి ఉదయం స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్నారు. తమ కుటుంబానికి వారసత్వంగా వస్తున్న భూమిని తనకు సంబంధం లేకుండా అధికారులు మరొకరికి రిజిస్ట్రేషన్ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఒక్కసారిగా కార్యాలయం సమీపంలోని విస్సన్నపేట-తిరువూరు ప్రధాన రహదారిపైకి చేరుకుని ఇరువురూ రహదారిపై పడుకుని, రాకపోకలను నిలిపివేశారు. తనకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈలోగా స్థానికులు అతనిని వారించే నిమిత్తం దగ్గరకు వెళ్లబోగా, బాలకృష్ణ జేబులోనుంచి పురుగుమందు డబ్బా తీసి, తాగేందుకు విఫలయత్నం చేశారు. బంధువులు నిలువరించటంతో మరో జేబు నుంచి పెట్రోలు తీసి, తనపై పోసుకుని నిప్పంటించుకునేందుకు యత్నించారు. ఈలోగా ఎస్ఐ జివివి.సత్యనారాయణ అక్కడకు చేరుకుని, వారిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా, తనకు న్యాయం జరగకుంటే మరింత తీవ్రంగా ఆందోళన చేస్తానని బిగ్గరగా కేకలు వేస్తూ పారిపోయాడు. దీంతో నిలిచిన రాకపోకలను పోలీసులు క్రమబద్ధీకరించారు.

LOST OF PROPERTY DOCUMENT

I, **Uppu Rajeswari**, W/o. Uppu Nagaraju, R/o. D.No. 23-16-27/1, Rama Mandiram Street, Satyanarayanapuram, Vijayawada, NTR Dist. A.P. I, have lost my Original Link Document bearing Document No. 2497/1997 which was Registered in Gunadala S.R.O. on 31-07-1997. This Document is Link of my Property Document bearing Document No. 8987/2021 which was Registered in Vijayawada S.R.O. in favour of me. This Original Link Document was lost by me on date 23-11-2023. While I, was going to take xerox copy of the same at xerox shop near BRTS Road. When I, reached xerox shop I, noticed that the bag containing the Original Link Document was missing. I searched a lot for the bag. But the Document was not found. So if any one found the Document please inform me at the above mentioned address. Good reward will be given.

NANDIGAMA MUNICIPALTY

'e Procurement Tender Notice

Roc.No.817/2023/E1, Dated: 11-12-2023

S. No	Grant	No.of Works	Estimate Amount (In Lakhs)	Opening date	Closing date
1.	MPLADS Funds	1	13,00,000/-	15-12-2023	18-12-2023
2.	General Funds	2	34,21,900/-	15-12-2023	18-12-2023
2.	General Funds	11	59,00,720/-	15-12-2023	01-01-2024
Total		14	Rs.1,06,22,620		

Note : All rights are reserved to the Commissioner to cancel or Reject the tenders without any reasons (As per G.O.Ms.No.94, Dt : 01-07-2003 I & CAD) Further details can be seen@ 'e' procurement market place @ www.tender.apeprocurement.gov.in

Contact No : **9490781856, 8341509213**

Commissioner, Nandigama Municipality

విద్యుత్ పొదుపుతో పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విచక్షణారహితంగా విద్యుత్‌ను వృదా చేయడం ద్వారా భవిషత్ అందకారవుతుందని, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవంలో భాగంగా రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపు చేయడం ద్వారా భవిషత్ తరాలకు భరోసా కల్పించాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సుఖజీవనానికి అలవాటు పడి విద్యుత్ పొదుపును నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యుత్ వాడకం, ఆదాపై ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకున్నప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నీరు, విద్యుత్ సంరక్షణ ప్రధాన అంశాలుగా ఉన్నాయని, విచక్షణారహిత విద్యుత్ వాడకంతో భవిషత్‌లో సంఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను నిల్వ చేసుకునే అవకాశం లేనందున అవసరాల మేరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడం ద్వారా వనరులను సంరక్షించుకోవచ్చన్నారు. విద్యుత్ విలువను ప్రజలకు తెలియజేసి వృదా చేయకుండా విద్యుత్ అవసరాలకు సరిపడినంత మాత్రమే వినియోగించుకోవాల్సి ఉందన్నారు. విద్యార్థి దశ నుండే విద్యుత్ వినియోగంపై అవగాహన కలిగివుండాలని, విద్యుత్ పొదుపుపై ప్రతి రోజు చర్చించుకుని అచరణలో పెట్టాలన్నారు. గృహాల్లో వినియోగించే ఎయిర్‌కండీషన్స్, రిఫ్రిజిరేటర్స్, వాటర్ గీజర్స్ వాషింగ్ మిషన్, ఫ్యాన్లు, లైట్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటి పరికరాలను వినియోగించేటప్పుడు పొదుపు చిట్కాలను పాటించాలన్నారు. పగలు వీలైనంత వరకు లైట్ల వినియోగాన్ని తగ్గించి, రాత్రి సమయంలో సాధ్యమైనంత త్వరగా దినచర్యలు ముగించుకుని విద్యుత్ వాడకాన్ని తగ్గించటంతో పాటు ఎల్ఇడీ బల్బులను వినియోగించాలన్నారు. విద్యుత్‌ను పొదుపు చేయటమంటే ధనాన్ని ఆదా చేయటమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. పాత ట్రాన్స్‌ఫార్మర్స్, ఫీడర్స్, విద్యుత్ లైన్‌లను మార్చడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సమానంగా ఉంటుందన్నారు. ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్, ఎండీ పద్మా జనార్ధనరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ లేకుండా ఒక గంట కూడా ఉండలేని పరిస్థితిని ఉహించలేమని, అలాంటి విలువైన విద్యుత్ పొదుపు అందరి బాధ్యతన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 25ఏళ్లు పైబడిన ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, రెగ్యులేటర్లు, విద్యుత్ లైన్లు మార్చేకు రూ.4వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఉత్పత్తి సరఫరాలో 8.05 నష్టాన్ని తగ్గించగలిగామని, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ యాక్ట్ ప్రకారం ఇంధన పొదుపుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. జేసీ డా.పీ.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఇంధన పొదుపును వారం రోజుల పాటే కాకుండా 365 రోజులు పాటించాలన్నారు. నేటి తరం విద్యుత్‌ను పొదుపు చేయడం ద్వారా భవిష్యత్ తరాలు అందకారం నుండి రక్షించగలమన్నారు. నేడు ప్రతి వస్తువు విద్యుత్‌పై ఆధారపడి ఉంటుందని, అవసరాలకు మించి అధిక విద్యుత్ వినియోగంతో ఉత్పత్తి పెరిగి గ్యాస్, బొగ్గు, క్రూడ్ ఆయిల్ వంటి సహజ వనరులు తరిగిపోయే ప్రమాదముందన్నారు. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులతో విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ సెక్యూరిటీ జేఎండీ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడూ రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించి విద్యుత్ పొదుపు పాటించడం ద్వారా 5వేల 6 వందల మిలియన్ యూనిట్లు ఆదా చేశామని దీన్ని భవిష్యత్‌లో 17 వేల మిలియన్ యూనిట్లు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం ఇంధన పొదుపుపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇఆర్‌సీ ఎడ్వయిజరీ కమిటీ సభ్యులు లక్ష్మీభీమేష్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఇ మురళికృష్ణ, ఈఈలు సుధాకర్, శ్రీనివాసరావు, డీఇఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐటీతో అపారమైన ఉపాధి అవకాశాలు

పాతూరు నాగభూషణం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జీవితంలో ఒక భాగమైందని ఐటీతో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ముఖ్య అతిథి పాతూరి నాగభూషణం అన్నారు. గురువారం గుణదల్లోని ఎన్టీఆర్ కాలనీలో డేటా వేలి సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రతి మనిషి జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు. వీసాలు,పాస్పోర్టులు ,ఫోన్ దగ్గర నుంచి టోల్ గేట్ల వరకు ప్రతిదీ మనిషి జీవితంలో అంతర్భాగమైందని అన్నారు. ఐటీ టెక్నాలజీలో ప్రపంచంలోకెల్లా భారతదేశ ముందుందని భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మరల గుంటూరు జిల్లాలు ముందు ఉన్నాయని అన్నారు. నరేంద్ర మోడీ ఐటీ రంగంలో మరింత ఉపాధి అవకాశాలు పెంపొందించుకు కృషి చేస్తంన్నారని అన్నారు. విజయవాడలో డేటా వేలి సెంటర్ ను ప్రారంభించటం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం డేటా వేలి సెంటర్ నిర్వాహకులు చలమశెట్టి పవన్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఐటీలో విస్తృతమైన అనుభవం ఉందని అన్నారు. ఈ అనుభవంతో యూకే లో కార్పొరేట్ సంస్థల్లో శిక్షణ ఇచ్చానని, అదేవిధంగా హైదరాబాద్ అమీర్ పేటలో శిక్షణ ఇచ్చానని అన్నారు. రాష్ట్రంలో మరిన్ని ఐటీ టెక్నాలజీ సెంటర్లు ప్రారంభిస్తామని తెలిపారు. మురళీమోహన్ మాట్లాడుతూ అపార అనంభవం ఉన్న ఫ్యాకల్టీలతో శిక్షణ ఇప్పించడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డేటా వేలి సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మలబార్‌లో 19 వరకు మైండ్ డైమండ్ షో

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ప్రపంచంలో అతి 3 పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ విజయవాడ షోరూములో "మైన్ డైమండ్స్". 'షోని తమ కస్టమర్లతో గురువారం ప్రారంభించారు. ఈ డైమండ్ షోని వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ షో ఈ నెల 14 నుంచి 19.వరకు కొనసాగుతుందని షోరూం ఎం.అర్జున్, జోనల్ హెడ్ నిఖిల్ చంద్రన్ తెలిపారు. ఈ డైమండ్ షో లో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నామన్నరు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ , బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందనీ వివారించారు.

మార్కెట్‌లోకి కొత్త కియా సోనెట్ వరల్డ్ ప్రీమియర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా, భారతదేశంలో మొట్టమొదటిగా అత్యధికంగా అమ్ముడవుతున్న రెండవ ఆవిష్కరణ ది న్యూ సోనెట్ యొక్క కొత్త అవతార్ను పరిచయం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది 10 స్వయంప్రతిపత్త లక్షణాలతో ఏడీఎస్‌ఈ ని ప్యాక్ చేస్తుందనీ, వీటిలో ఫ్రంట్ కొలిజన్ అవాయిడెన్స్ అసిస్ట్ లీడింగ్ వెహికల్ డిపార్చర్ అలర్ట్ లేన్ ఫాలోయింగ్ అసిస్ట్ ఉన్నాయన్నారు. బలమైన 15 హై-సేఫ్టీ ఫీచర్లతో కలిపి, సోనెట్ ఇప్పుడు 25 కంటే ఎక్కువ భద్రతా లక్షణాలను కలిగి ఉందనీ వివారించారు. కొత్త సోనెట్ దాని విభాగంలో 15 ప్రామాణిక భద్రతా లక్షణాలను అందించే ఏకైక కాంపాక్ట్ ఎస్ యూ వి అవుతుందనీ అశాభావం వ్యక్తం చేశారు.కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ తే-జిన్ పార్క్ మాట్లాడుతూ "సెల్టోస్ను అనుసరించి మా విజయవంతమైన భారతదేశ ప్రయాణంలో సోనెట్ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. అద్భుతమైన ఫీచర్లు మరియు డిజైన్తో భారతదేశంలో ప్రదర్శించబడి, ఇది సరిహద్దులను అధిగమించి, ఇప్పుడు 100 దేశాలకు ఎగుమతి చేయబడుతోందన్నారు. కొత్త సోనెట్ పరిచయంతో కాంపాక్ట్ ఎస్ యూ వి విభాగంలో అగ్రస్థానాన్ని పొందడం మా ఆశయమన్నారు.

హెచ్‌డీఎఫ్‌సి లైఫ్ క్లిక్ 2 అచీవ్'ని ప్రారంభించిన హెచ్ డిఎఫ్సీ లైఫ్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్ డిఎఫ్ సి లైఫ్, కొత్త ప్రొడక్ట్ హెచ్ డిఎఫ్ సీ లైఫ్ క్లిక్ 2 అచీసిని ప్రారంభించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది హామీ ప్రయోజనాలను అందించే పొదుపు జీవిత బీమా పథకమని తమ ప్రియమైనవారి భవిష్యత్తును కాపాడేందుకు, వారి ఆర్థిక లక్ష్యాలను అందుకోవడం కోసం ఈ ప్లాన్రూపొందించబడిందన్నారు. ఈ ప్లాన్ మరుసటి పాలసీ నెల ప్రారంభంలోనే హామీ గల తక్షణ ఆదాయాన్ని పొందగలరన్నారు.ఈ కొత్త ప్లాన్ లాంచింగ్ సందర్భంగా హెచ్ డిఎఫ్సీ లైఫ్ ప్రొడక్ట్స్ అండ్ సెగ్మెంట్స్ హెడ్ అనీష్ ఖన్నా మాట్లాడుతూ హెచ్ఎఎప్సి లైఫ్ క్లిక్ 2 అచీవ్ ప్రోడక్ట్తో మీ కలలను నెరవేర్చుకునే ప్రయాణంలో భాగంగా, మీ మొదటి అడుగును సురక్షితంగా వేయవచ్చన్నారు. ఇది హామీ గల రాబడులు అందించే సౌలభ్యంతో, మీ కలలను సాధించుకోవడానికి మీకు అపరిమిత కాంబినేషన్లను అందించే ప్లాన్ అని వివారించారు.

హెర్బాలైఫ్ ఇండియా, షులిని యూనివర్శిటీతో డైరెక్ట్ సెల్లింగ్లో మేనేజ్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : గ్లోబల్ న్యూట్రిషన్ కంపెనీ హెర్బాలైఫ్ ఇండియా, హిమాచల్ ప్రదేశ్ సోలన్ లోని షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయో టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ తొలిసారిగా ఒక ఒప్పందంపై సంతకం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ అనే సబ్జెక్టును చేర్చేందుకు సంయుక్తంగా ముందడుగు వేశాయన్నారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు హెర్బాలైఫ్ తో జరిగిన ఒప్పందంలో భాగంగా షూలిని యూనివర్సిటీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డైరెక్ట్ సెల్లింగ్ ఇన్ అకాడమిక్స్ (సీఈడీఎస్ఏ)ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ చొరవతో హిమాచల్ కు చెందిన ప్రముఖ యూనివర్సిటీలో బీబీఏ, ఎంబీఏ కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ మేనేజ్ మెంట్ ఒక సబ్జెక్టు కావడం గమనార్హమన్నారు.ఈ మేరకు యూనివర్సిటీ యాజమాన్యం 2023-24 కొత్త అకాడమిక్ క్యాలెండర్ లో ఈ కోర్సుకు సంబంధించిన వివరాలను పొందుపరనుందన్నారు. విద్యార్థులకు, వ్యాపారులుగా ఎదగాలని ఆశించే వారికి ఈ కోర్సు వల్ల అనేక లాభాలు జరుగుతాయని ఆశిస్తోంది అశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మాత్ర మాత్రమే కాదు, భారత డైరెక్ట్ సెల్లింగ్ సెక్టార్ కు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ హెర్బాలైఫ్ ఇండియా అజయ్ కన్నా వివారించారు.

ఎంఎన్ రాజు దంపతులకు ఆత్మీయసత్కారం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అర్బన్ 28వ వార్షికోత్సవం వేడుకలు రాష్ట్ర కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.యన్.రాజు దంపతులను "షష్ఠి పూర్తి" సంధర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ విచ్చేసి మాట్లాడుతూ అర్బన్ ప్రాంతంలో పేదలకు వైద్య సేవలు అందిస్తున్నారని అందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. డాక్టర్ రాజు అందరి వాడు ఆత్మ బంధువు అందరికి సేవలు అందించటం సంతోషకరమాన్నరు.అయన ఆయురారోగ్యాలుతో మరింత కాలం ఏదప్రజలకు వైద్య సేవలు అందించాలని అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లా రావు, కృష్ణ మూర్తి,ఉస్మాన్, విద్యా సాగర్, బర్కతుల్లా తదితరులు పాల్గొన్నారు.

యువగళం ముగింపు పాదయాత్ర శంఖారావాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : నారా లోకేష్ యువగళం ముగింపు పాదయాత్ర సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తలపెట్టిన ఎన్నికల శంఖారావంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించగా, మండలి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని ప్రజలు పట్టిపీడిస్తున్న సైకో జగన్‌ను గద్దె దించాలని మండలి అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, క్లస్టర్లకు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లకు బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకువెళ్ళాలన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి మానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోనికి తీసుకువెళ్ళి వివరిస్తూ ఇంటింటికి వెళ్ళి గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలను వివరించాలన్నారు. తుఫాన్ వచ్చి 10 రోజులు కావస్తున్నా పంట నష్ట అంచనాలు వేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని, రైతాంగ సమస్యలపై పోరాటానికి పార్టీ సిద్దంగా ఉందని చెప్పారు. వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత పెరుగుతుందని, 2024లో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి గెలుపు ఖాయం అన్నారు. అందుకే మొన్నటి వరకు వై నాట్ 175 అన్న జగన్ నేడు సిట్టింగ్ ఎం.ఎల్.ఎ లకు సీటు ఇవ్వకుండా భారీగా మార్పులు చేపడుతున్నట్లు అన్నారు. రాన్ను ఎన్నికల్లో వైసిపికి రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని మండలి అన్నారు. ఈ నెల 20 వ తేది నెల్లిమర్ల నియోజకవర్గం, బోగాపురం మండలంలోని పొలెపల్లి గ్రామంలో నిర్వహించబడుతున్న ఎన్నికల శంఖారావం కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీగా ఆ పార్టీ శ్రేణులు తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఎస్.సి సెల్ అధ్యక్షులు ఎం. ఆదినారాయణ, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, చల్లపల్లి, ఘంటశాల మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండె శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు, మోర్ల రాంబాబు, తుమ్మల చౌదరిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మండల బాలవర్ధన్‌రావు, రాష్ట్ర నాయకులు దిరిశం బాల కోటయ్య, నియోజకవర్గ ఎస్.సి సెల్ అధ్యక్షులు దిరిశం వెంకటరావ్ లతో పాటు ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగవైకల్యం మనస్సుకు కాదు

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : అంగవైకల్యం అనేదిశరీరంకు తప్పా మనస్సుకు లేదని అన్ని రంగాల్లో తమ ప్రతిభను సాటుతున్నారని రైల్వేలో ప్రధానమైన విభాగాల్లో పోటీ పడుతూ మంచి ప్రతిభను సాటుతున్నారని విజయవాడ డివిజన్ అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్లు డి.శ్రీనివాస్ రావు (మౌలిక సదుపాయాలు),ఎం శ్రీకాంత్ (ఆపరేషన్స్) కొనియాడారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు సౌత్ సెంట్రల్ రైల్వే దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం విజయవాడ కమిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతాసత్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ అన్ని అవయవాలు సరిగా ఉన్న వారితో సమానంగా విధులు నిర్వర్తిస్తున్న దివ్యాంగులను అభినందించారు. వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు దివ్యాంగ ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు,కోర్కెలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. మిగతా ఉద్యోగులు మాదిరిగా తమకు కూడా పదోన్నతి కల్పించాలన్నారు.సంఘం గౌరవ అధ్యక్షుడు బి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ అధ్యక్షులు ఏం.లీల, ఏ.వెంకటేశ్వరరావు, జి.పాపారావు,ఎన్.అర్జున్‌రావు, ఏ.అశోక్,సంఘం ప్రతినిధులు శివకుమార్,ఎర్రం నాయుడు,త్రివిక్రమ్,బి.రాంబాబు,జగదీష్,వివిధ శాఖల పనిచేస్తున్న దివ్యంగా ఉద్యోగులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మాజీ సైనికులకు రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని ఎక్స్ సర్వీస్ మెన్ నేషనల్ అధ్యక్షులు మోటూరి శంకర్రావు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎక్స్ సర్వీస్ మేన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికుల రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంకర్రావు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చిన విధముగా ఆంధ్రప్రదేశ్ లోని మాజీ సైనికుల బాగోగులు చూసుకోవడానికి వీలుగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. దేశానికి ఎన్నో సేవలు అందించిన మాజీ సైనికులకు ప్రస్తుతం వారు నివాసం ఉండే ప్రాంతంలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ సైనికులుగా ఉండి ప్రజల ఆమోదంతో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్న గూడెం ఎంపీటీసీ సభ్యునిగా ఎన్నికైన పుసులూరు లక్ష్మీనారాయణ, బాపట్ల ఎంపీటీసీ సభ్యులుగా ఎన్నికైన ఏ. సాంబశివరావుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ విశాఖపట్నం,మమ్మనేని గోపాలకృష్ణ విజయవాడ, తాండ్ర పాపారావు అనంతపురం పాల్గొన్నారు.

కోపా ఉపకారానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కోపా(కాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఎయిడ్ ఫర్ పూర్) ఛారిటబుల్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ట్రస్టు డైరక్టర్ తుంగల నరేంద్రబాబు తెలిపారు. తమ సంస్థ గత 18 సంవత్సరాలుగా విస్సన్నపేట కేంద్రంగా విస్సన్నపేట, నూజివీడు, మైలవరం, ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం, చాట్రాయి, రెడ్డిగూడెం మండలాల్లోని విద్యార్థులకు ఈ సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యనభ్యసించే విద్యార్థులు తమ దరఖాస్తులను ఈనెల 31వ తేదీలోగా విస్సన్నపేటలోని తమకు అందజేయాలని ఆయన సూచించారు.

సచివాలయ సిబ్బందితో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహణ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించటం లేదని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ లు సమ్మె చేస్తుండటంతో కనికరం లేని ప్రభుత్వం అంగన్వాడీ లపై క క్ష గట్టినట్లు అంగన్వాడీ కేంద్రాల తాళ్ళాలు పగలు గొట్టి అయిన సచివాలయం సిబ్బంది తో వాలంటీర్లు తో కేంద్రాలు నడపాలనే ఉదే శం తో పెనుగంచిప్రోలు మండలంలో అన్ని అంగవాడి కేంద్రాలను ఓపెన్ చేయాలని కలెక్టర్ ఆదేశించగా పెనుగంచిప్రోలు లోని అంగవాడి సెంటర్ 6 వ నంబర్ తాళాలు పగలికొట్టి అంగవాడి సెంటర్ నెం.6 ను ఓపెన్ చేయటమైనది.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్. కె.లక్ష్మి కల్యాణి వైద్య అధికారి, ఇందిరా.సిడిపిఓ ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్దుద్దకాజనార్ధనరావు,పంచాయతీ సెక్రెటరీ జి శ్యామ్ కుమార్.గ్రామ రెవెన్యూ అధికారులు,మహిళ పోలీసులు, ఐసీడీసీ సూపర్ వైజరు, తదితరులుపాల్గొన్నారు..

రైతులకు నష్టపరిహారం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పీఏసీ చైర్మన్ నాదెండ్ల. మనోహర్, పిఏసి సభ్యులు కొణిదల. నాగబాబు ని కలిసిన తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు. శ్రీనివాసరావు మరియు నాలుగు మండలాలఅధ్యక్షులు, మరియు మిర్చి రైతులు. ఈ సందర్భంగా మిచౌంగ్ తుఫానువలన మిర్చిపంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి సహాయం తక్షణం అందే విధంగా పార్టీ నుంచి వైసీపీ ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా వారు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. మరియు నియోజకవర్గములోని పలు సమస్యలపై, జనసేన పార్టీ బలోపేతం గురించి ఇరువురి నాయకులకు వివరించిన తిరువూరు నియోజకవర్గ నాయకులు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల అధ్యక్షులు చింతలపాటి. వెంకట కృష్ణారావు, విస్సన్నపేట మండల అధ్యక్షులు షేక్. యాసిన్, తిరువూరు మండల అధ్యక్షులు పర్సా. పుల్లారావు, ఏ కొండూరు మండల అధ్యక్షులు లాకావతు .విజయ్, టౌన్ నాయకులు ఉయ్యూరు. జయప్రకాష్, బత్తుల. వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు వెంపాటి. యేసయ్య, వట్టి కొండ. కృష్ణ, జరబల .రామకృష్ణ, పసుపులేటి. మాధవరావు, పసుపులేటి .సతీష్ ,తోట. కృష్ణ కిషోర్, కస్తూరి. సీతారామస్వామి, షేక్ పై రోజ్, తదితర జనసైనికులు, రైతులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్‌కు సీఎం హాజరు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నగరంలో జరిగే సెమీ క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిదిగా హాజరు కానున్నారని, ఈ వేడుకలను చర్చ ఫాదర్లు, ప్రజాప్రతినిదులు, అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న సెమీ క్రిస్మస్ వేడుకల నిర్వాహణ ఏర్పాట్లుపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవ సంఘ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సామూహిక కాండిల్ లైటింగ్ నిర్వహించి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అనంతరం ప్రార్ధనలు నిర్వహిస్తారన్నారు. వేడుకల ప్రాంగణాన్ని అందంగా అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే విష్ణువర్ధన్, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, నగర మేయర్ భాగ్యలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, శ్రీశైలజారెడ్డి, వైసీపీ తూర్పు ఇన్‌చార్జి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

స్థూపం పరిసరాలను పరిశుభ్రం చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : తుఫాన్ మృతుల జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపం చుట్టూ పరిశుభ్రం చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ బాధ్యులు మునగాల బాలకృష్ణారావు కోరారు. 1977 నవంబర్ 19 న దివిసీమకు వచ్చిన ఉప్పెనలో వేలాది మంది ప్రజలు వేలాదిగా పశువులు, కోళ్ళు మృతి చెందగా నాటి ప్రళయానికి గుర్తుగా మండల పరిధిలోని పులిగడ్డలో ఎత్తైన స్థూపాన్ని ఆ నాడు నిర్మాణం చేపట్టారు. కొంత కాలం స్థూపం బాగోగులు పట్టించుకున్న అధికారులు ప్రస్తుతం పట్టించుకోకపోవడంతో ప్రతి సంవత్సరం నవంబర్ 19 వ తేదిన రాజకీయ నాయకులు తుఫాన్ మృతుల సంస్మరణార్ధం కొవ్వొత్తులు వెలిగిస్తున్నారు. కానీ పరిసరాలను పరిశుభ్రం చేయకపోవడంతో స్థూపం చుట్టూ చిట్టడవిని తలపిస్తుందని బాలకృష్ణ గురువారం అన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుని స్థూపం చుట్టూ ఫ్లాట్‌ఫారం ఏర్పాటు చేసి పూల మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు.

నేడు అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతిని శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కొల్లిపార రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు పోలీస్ స్టేషన్ సమీపంలో గల పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకు పూలాభిషేకం అనంతరం 200 మంది నిరుపేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్ రమేష్ , ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ కృష్ణాజిల్లా అధ్యక్షులు యక్కలి మణిదీప్‌లు పాల్గొంటారని ఆర్యవైశ్య సోదరి, సోదరిమణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.